# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 101 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | మంగళవారం | 8-7-2025 | పేజిలు -8 | వెల: రూ. 5.00


### నీలగిరి నిత్యపద్యం

అడగకుండనిచ్చు నార్థికసాయంబు
విననివార్కి నేర్పు విద్య గూడ
స్వార్థపరులపట్ల సహకారభావమ్ము
వనధిలోన కురియు వాన సుమ్ము

మీ
విజయప్రసాద్ నలుమాసు
కవి,తెలుగు బోధకులు


### విలేకరులు కావలెను

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.




## మరో బాంబు పేల్చిన ట్రంప్

### బ్రిక్స్ అనుకూల దేశాలపై 10 శాతం అదనపు టారిఫ్‌లు.

వాషింగ్టన్, -
టారిఫ్‌ల విషయంలో కఠిన వైఖరి అవలంభిస్తోన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా కీలక ప్రకటన చేశారు. బ్రిక్స్ సదస్సు వేళ కీలక హెచ్చరికలు చేశారు. బ్రిక్స్ అనుకూల దేశాలపై 10 శాతం అదనపు సుంకాలు తప్పవని హెచ్చరించారు. బ్రిక్స్ దేశాలు అమెరికా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని ఈ సందర్భంగా ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ట్రూత్‌లో పోస్టు పెట్టారు. 'అమెరికా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బ్రిక్స్ అనుకూలంగా ఉన్న ఏదేశానికైనా అదనంగా 10 శాతం సుంకాలు విధిస్తాం. ఇందులో ఎలాంటి -మిగతా 2 లో





## వనం పెంచితేనే మనం క్షేమం

### ప్రతి ఒక్కరు రెండు మొక్కలు నాటాలి

- తల్లి నాటిన మొక్కలను పిల్లలు పెంచాలి
- మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టాం
- జీవవైవిద్యాన్ని కాపాడాలన్న మంత్రి కొండ సురేఖ
- వనమహోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, -
ప్రతి ఒక్కరు రెండు మొక్కలు నాటాలని, తల్లిలా వాటిని కాపాడడం వల్ల రాష్ట్రం పచ్చదనం సంతరించుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వనం పెంచితేనే మనం క్షేమంగా ఉండగలుగుతామని -మిగతా 2 లో



## భారత్, పాక్‌ను ఒకే త్రాసులో తూకం వేయలేం

- 'పాకిస్థాన్ ఉగ్రవాదులకు మద్దతుగా నిలుస్తోంది.
- భారత్ మాత్రం ఉగ్రవాద బాధితురాలిగా ఉంది
- బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ

బ్రెజిల్ జూలై 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు పొరుగుదేశం పాకిస్థాన్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.బ్రెజిల్‌లో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు. పాక్ ఉగ్రవాద మద్దతుదారని, భారత్ ఉగ్రవాద బాధిత దేశమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ రెండింటినీ ఒకే త్రాసులో తూకం వేయలేమన్నారు. 'పాకిస్థాన్ ఉగ్రవాదులకు మద్దతుగా నిలుస్తోంది. భారత్ మాత్రం ఉగ్రవాద -మిగతా 2 లో

## తెలంగాణ కేసీఆర్ జాగీరా

- ఎందుకీ ఈ అహంకారం
- మీడియాపై దాడి చేస్తే సహించమని బండి హెచ్చరిక

జగిత్యాల జూలై 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
తెలంగాణ కేసీఆర్ జాగీరా అంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కేసీఆర్ కొడుకు కెటిఆర్‌కు అహంకారం తగ్గలేదన్నారు. అధికారం పోయినా నిజాలు గుర్తించకుండా ఇంకా అహంకారం ప్రదర్శిస్తే కుదరదని అన్నారు. వాడు వీడు అని తిడితే కేసీఆర్ కుటుంబం కార్లను కూడా తిరగనివ్వమన్నారు. రాధాకృష్ణ రాసింది ముమ్మాటికీ వాస్తవమని బండి సంజయ్ స్పష్టం చేశారు. -మిగతా 2 లో





## అక్బరుద్దీన్‌కు హైడ్రా మినహాయింపు ఇచ్చిందా?

- రేవంత్ రెడ్డి ప్రభుత్వం సమాధానం చెప్పాలి
- కేంద్ర మంత్రి బండి సంజయ్

జగిత్యాల, జూలై 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గంలో పర్యటించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, హైడ్రా అధికారుల వైఖరిపై తీవ్రంగా స్పందించారు. పేదల ఇండ్లను అక్రమ నిర్మాణాల పేరుతో కూల్చేస్తూ, అక్బరుద్దీన్ ఒవైసీ కుటుంబానికి మాత్రం మినహాయింపు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. "ఒకే దేశం, ఒకే చట్టం" అనే నినాదం కాంగ్రెస్ పాలనలో కేసీఆర్ చుట్టంగా మారిందా? అని మండిపడ్డారు. అక్బరుద్దీన్ కళాశాలపై చర్యలు తీసుకోలేదని, విద్యార్థులు -మిగతా 2 లో


## అబద్దాలతో సీఎం కాలక్షేపం

### ఆరు గ్యారెంటీలను మరచిన ప్రభుత్వం



- ఇటువంటి సీఎంను గతంలో ఎప్పుడు చూడలే
- రుణ మాఫీ లేదు.. రైతు బంధు లేదు
- తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ఆ కుర్చీలో కూర్చున్నారంటేనే.. అందుకు కేసీఆరే కారణం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, జూలై 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
సీఎం రేవంత్ రెడ్డి అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మరోమారు విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారని.. అవి చేయ లేదని చెప్పారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఉమ్మడి మెదక్ జిల్లాలకు చెందిన పలు పార్టీల నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి కోతలు సరిపోవని.. కర్రు కాల్చి వాతలు పెట్టాలన్నారు. -మిగతా 2 లో



## అమరావతి క్వాంటమ్ వ్యాలీ డిక్లరేషన్ ఆమోదం

### ఉత్తర్వులు జారీచేసిన ఏపీ ప్రభుత్వం

అమరావతి,
అమరావతి క్వాంటమ్ వ్యాలీ డిక్లరేషన్ ఆమోదిస్తూ ఆంధప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత నెల 30వ తేదీన విజయవాడలో జరిగిన 'అమరావతి క్వాంటమ్ వ్యాలీ వర్క్‌షాప్ నిర్వహించినట్టు- ఉత్తర్వుల్లో పేర్కొంది ఏపీ ప్రభుత్వం. ఈ వర్క్‌షాప్ ద్వారా ప్రభుత్వ, పరిశ్రమ, విద్యా సంస్థలు, స్టార్టప్‌లు కలిసి కొత్త -టె-క్నాలజీని సమన్వయంతో పనిచేసే దిశగా చర్చలు తీసుకోవాలని తెలిపింది ప్రభుత్వం. అమరావతిని గ్లోబల్ క్వాంటమ్ టెక్నాలజీ హబ్‌గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో అమరావతి క్వాంటమ్ వ్యాలీ డిక్లరేషన్ ను జూన్ 30 ప్రకటించింది -మిగతా 2 లో

## క్రీడా వసతులకు నిధులు కేటాయించండి

- ఖేల్ ఇండియా పోటీలను తెలంగాణలో నిర్వహించండి
- కేంద్రమంత్రి మన్సూఖ్ మాండవీయకు సీఎం వినతి



న్యూఢిల్లీ జూలై 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఖేలో ఇండియా గేమ్స్-2026ను తెలంగాణలో నిర్వహించాలని కేంద్ర క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ మంత్రి మన్‌సుఖ్ ఎల్. మాండవీయకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఖేలో ఇండియాతో పాటు జాతీయ క్రీడలు, జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు ఆతిథ్యమిచ్చే అవకాశాన్ని పరిశీలించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. దేశ రాజధాని దిల్లీలో పర్యటిస్తున్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి.. కేంద్రమంత్రి మన్‌సుఖ్ -మిగతా 2 లో

## ఉమ్మడి జిల్లాలకు పార్టీ ఇన్‌చార్జీల నియామకం

### పేర్లను ప్రకటించిన పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్



హైదరాబాద్,
సంస్థాగత నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసేందుకు ఉమ్మడి జిల్లాల వారీగా ఇంఛార్జ్‌లను టీ-పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నియమించారు. సోమవారం జిల్లా ఇంఛార్జ్‌లతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీ-పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, 10 ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విధి విధానాలను మీనాక్షి వెల్లడించారు. త్వరలో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీల నిర్మాణం -మిగతా 2 లో

# వనం పెంచితేనే మనం క్షేమం

(మొదటి తరువాయి)

చెప్పారు. రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బొటానికల్ గార్డెన్స్‌లో రుద్రాక్ష మొక్కనాటి వనమహోత్సవం కార్యక్రమాన్ని సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రెండు మొక్కల చొప్పున నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రధానంగా తల్లులు మొక్కలు నాటితే తమ పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా చూసుకుంటారని చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరుమీద మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. వెనుకబడిన తరగతులకు మహిళలను ఆర్థికంగా ఎదగడమే తమ లక్ష్యమన్నారు. మహిళలు ఆర్థికంగా రాణిస్తేనే వారికి ఇంటితోపాటు రాష్ట్రంలో, దేశంలో ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. వారు ఆత్మ గౌరవంతో రాణిస్తే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో ప్రతి తల్లి తమ ఇంట్లో రెండు మొక్కలు పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటామన్నారు. తల్లులు మొక్కలు నాటితే పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా సంరక్షిస్తారని చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరు మీదగా మొక్కలు నాటి రక్షించాలని పేర్కొన్నారు. మహిళా సంఘాలతో బస్సులు కొనుగోలు చేయించి.. ఆర్టీసీలో అద్దెకు తీసుకున్నాం. స్వయం సహాయక సంఘాల్లో కోటి మందిని చేర్చాలని లక్ష్యం పెట్టుకున్నాం. ఒకప్పుడు సోలార్ పవర్ ప్రాజెక్టులు అంబానీ, అదానీ వంటి వారే ఏర్పాటు చేసేవారు. రాష్ట్రంలో మహిళలు ఈ ప్రాజెక్టులు ఏర్పాటు చేసే అవకాశం కల్పిస్తున్నాం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం మహిళలను చిన్నచూపు చూసింది. ఐదేళ్ల పాటు రాష్ట్ర మంత్రివర్గంలో ఒక్క మహిళకు కూడా చోటు ఇవ్వలేదు. రాజీవ్‌గాంధీ తెచ్చిన మహిళా రిజర్వేషన్ల బిల్లు వల్లే మహిళలు అవకాశాలు అందిపుచ్చుకుంటున్నారని అన్నారు. భవిష్యత్తులో వారికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి గెలిపించే బాధ్యత కూడా తీసుకుంటామని రేవంత్‌రెడ్డి తెలిపారు. జీవ వైవిధ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని మంత్రి కొండా సురేఖ అన్నారు. మొక్కలు నాటి వాటిని రక్షిస్తేనే మానవాళికి మనుగడ ఉంటుందని చెప్పారు. దీంతో తర్వాత తరాలకు కూడా ఉపయోగం ఉంటుందని తెలిపారు. వన మహోత్సవాన్ని ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో మంత్రి కొండ సురేఖ, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, నాగర్ కర్నూల్‌ఎంపీ మల్లు రవి తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. యూనివర్సిటీలోని అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున మహిళలను తరలించారు.

# అబద్దాలతో సీఎం కాలక్షేపం

(మొదటి తరువాయి)

ఆ విధంగా మీరందరూ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.

గతంలో చాలా మంది ముఖ్యమంత్రులను చూశామని.. కానీ ఇలాంటి ముఖ్యమంత్రిని తాను చూడలేదంటూ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డిది నోరా లేకుంటే మోరీనా అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ముందు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. రుణ మాఫీ లేదు.. రైతు బంధు లేదంటూ రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని ఎద్దేవా చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు- గెలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి అంటు-న్నారని.. అందుకే వందనా నీ బొందనా అని తాను స్పందించానని కేటీఆర్ చెప్పారు. ఇది కోతల ప్రభుత్వమంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అభివర్ణించారు. తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ఆ కుర్చీలో కూర్చున్నారంటేనే.. అందుకు కేసీఆరే కారణమన్నారు. కేసీఆర్, టీఆర్ఎస్ లేకపోతే.. గులాబీ జెండా ఎగరకుంటే.. తెలంగాణ వస్తుండేనా అని కేటీ-ఆర్ ప్రశ్నించారు. ఆ విషయం రేవంత్ రెడ్డికి తెలియదా అంటూ సందేహం వ్యక్తం చేశారు. పదేళ్ల పాటు- తాము సైతం అధికారంలో ఉన్నామన్నారు. కానీ తాము ఈ విధంగా ఎగిరెగిరి పడలేదన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో ఆరాచకాలను ఈ సందర్భంగా కేటీఆర్ వివరించారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కేటీ-ఆర్ సూటిగా ప్రశ్నించారు. సిద్దిపేట అంటే పందులు గుర్తుకు వచ్చేవి.. మెదక్ అంటే గాడిదలు గుర్తుకు వస్తాయని హరీష్ రావు చెప్పారు.. సిద్దిపేటలో పందులు మాయం అయ్యాయి కానీ మెదక్‌లో మాత్రం ఇంకా కొన్ని గాడిదలు ఉన్నాయి.. వాటి సంగతిని బీఆర్ఎస్ కార్యకర్తలు చూసుకుంటారు.. రేవంత్ రెడ్డికి కర్రు కాల్చి వాత పెట్టాల్సిన సమయం వచ్చింది. రేవంత్ రెడ్డి లాంటి లేకి ముఖ్యమంత్రిని ఇప్పటివరకు చూడలేదు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గ్రామాల్లో తిడుతున్న తిట్లు- ఇప్పటిదాకా చరిత్రలో ఏ ముఖ్యమంత్రిని తిట్టలేదు. సిగ్గు శరం ఉన్నోడు అయితే ఈపాటికి బకెట్ నీళ్లలో మునిగి ఆత్మహత్య చేసుకునేవాడు. రేవంత్ రెడ్డికి సిగ్గు,శరం, మానం, ఇజ్జత్ లేదు కాబట్టే పట్టించుకోవడం లేదు.. రెండు లక్షల వరకు రుణాలను మాఫీ

చేస్తానని ఎన్నికల ప్రచారంలో చెప్పి అధికారంలోకి రాగానే రేవంత్ రెడ్డి ప్లేటు- ఫిరాయించాడు. రూ. 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీని రూ. 12 వేల కోట్లకు మాత్రమే పరిమితం చేసిండు. కానీ మొత్తం రుణమాఫీ చేశానని గప్పాల్ కొట్టు-కుంటు-న్నాడు.. కెసిఆర్ బిచ్చమేసినట్టు- ఒక్క పంటకే ఎకరాకు పదివేలు ఇస్తున్నాడని.. నేను అధికారంలోకి వస్తే రెండు పంటలకు ఎకరాకి 15000 రైతు భరోసా ఇస్తానని చెప్పి అన్నదాతలను రేవంత్ నిలువునా మోసం చేశాడు.. అత్తకు నెలకు 4000, కోడలకు నెలకు 2500 ఇస్తానని మాటతప్పిండు.. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇప్పుడు 100 సీట్లు- గెలుస్తామని చెప్పుకుంటున్నాడు.. అందుకే వంద కాదు వాని బొంద అన్నా.. ఢిల్లీకి పోతే దొంగల్లాగా చూస్తున్నారు, చెప్పులు ఎత్తుకుపోయే దొంగల్లాగా చూస్తున్నారని ఎవరైనా ముఖ్యమంత్రి చెప్పుకుంటాడా?.. ఎన్టీఆర్ ,చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి ,రోశయ్య, కేసీఆర్ లాంటి ముఖ్యమంత్రులను చూసిన ప్రజలు రేవంత్ రెడ్డిని చూసి ఛీ అనుకుంటున్నారు.. రేవంత్ రెడ్డి నోరు విప్పితే డ్రైనేజీ కంపు, గబ్బు మాటలు, గబ్బు వ్యవహారాలు.. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ గురించి ఇష్టం వచ్చినట్టు- మాట్లాడడం న్యాయమా?.. తెలంగాణ సీఎం కుర్చీలో కూర్చునే భాగ్యం రేవంత్ రెడ్డికి రావడానికి కారణం కేసీఆర్ కాదా?అన్నారు. కెసిఆర్, బీఆర్ఎస్ లేకపోతే గులాబీ జెండా ఎగరకపోతే ఇవాళ తెలంగాణ వచ్చేదా?.. హరీష్ రావు దగ్గర రేవంత్ రెడ్డి శిష్యరికం చేసిండు. హరీష్ రావు మంత్రి అయినప్పుడు ఇదే తెలంగాణ భవన్ ముందు రేవంత్ డ్యాన్సులు కూడా చేశాడు. మేము అధికారంలో ఉన్న పదేళ్లు రేవంత్ రెడ్డి లాగా లేకి పనులు చేయలేదు. ప్రతిపక్షాల మీద అడ్డమైన కేసులు పెట్టలేదు. ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలను పోలీసులతో కొట్టియ్యలేదు.. నర్సింగ్ అనే బీఆర్ఎస్ కార్యకర్త ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెడితే పోలీసులు అక్రమంగా తీసుకెళ్లి తీవ్రంగా హింసించారు. ఇందిరమ్మ రాజ్యమంటే ఇదేనా ?

కేసులు పెట్టు-డు, రోకలిబండ ఎక్కించుడు, ఇష్టం వచ్చినట్టు- కొట్టు-డు, భావ ప్రకటన స్వేచ్ఛ లేకుండా ముఖ్యమంత్రిని పొగడమే పనిగా పెట్టు-కోవాలా? ఇదేనా ఇందిరమ్మ రాజ్యం?.. ఇచ్చిన హామీలను అమలు చేసినప్పుడు ముఖ్యమంత్రిని కచ్చితంగా ప్రజలే పొగుడుతారు.. తెలంగాణ మీద కక్ష చూపించకుండా, ప్రతిరోజు తెలంగాణ జాతిని అవమానించకుండా, కేసీఆర్ గారి కంటే తెలంగాణకు ఎక్కువ మంచి చేస్తే తప్పకుండా రేవంత్ రెడ్డి గురించి నాలుగు మంచి మాటలు ప్రజలు చెబుతారు.. లేకుంటే బరాబర్ రేవంత్ రెడ్డిని నిలదీస్తారు. తెలంగాణ రక్తంలోనే తిరుగుబాటు- స్వభావం ఉంటు-ంది. మూడున్నర సంవత్సరాలు ఇంకా అధికారంలో ఉండే పార్టీని ఛీ కొట్టి ప్రతిపక్ష పార్టీలోకి రావడం అంటే మామూలు విషయం కాదు. పూర్వ మెదక్ జిల్లా నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న అందరికి హృదయపూర్వక స్వాగతం.. పూర్వ మెదక్ జిల్లాలోని 10 నియోజకవర్గాలు, అన్ని పార్లమెంట్ స్థానాలు, మూడు జిల్లా పరిషత్ లను బీఆర్ఎస్ కచ్చితంగా గెలుస్తుందన్న విశ్వాసం నాకు ఉంది.. బీఆర్ఎస్ కార్యకర్తలకు నేను, హరీష్ రావు గారు అండగా ఉంటాం.. హరీష్ రావు గారి నాయకత్వంలో తిరిగి జిల్లాలో బీఆర్ఎస్ జెండా సగర్వంగా ఎగురుతుంది. మళ్లీ కెసిఆర్ గారు ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టే వరకు మనమందరం కష్టపడదామని‘ కేటీ-ఆర్ తెలిపారు.

# క్రీడా వసతులకు నిధులు కేటాయించండి

(మొదటి తరువాయి)

మాండవీయతో భేటీ అయ్యారు. తెలంగాణలో జాతీయ, అంతర్జాతీయ క్రీడాపోటీల నిర్వహణకు అవకాశం ఇవ్వాలని కోరారు. 'ఖేలో ఇండియా', '40వ జాతీయ క్రీడలు' నిర్వహణకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఖేలో ఇండియా' కింద శిక్షణ, వసతుల అభివృద్ధికి నిధులివ్వాలి. జాతీయ క్రీడల్లో పాల్గొనేవారికి రైలు ఛార్జీల్లో రాయితీ పునరుద్ధరించాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. మన్‌సుఖ్ ఎల్.మాండవీయను ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సోమవారం కలిశారు. ఖేలో ఇండియా కింద క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి, క్రీడాకారుల శిక్షణ, క్రీడా నిపుణులఎంపిక ఇతర కార్యక్రమాలకు నిధులు కేటాయించాలని కోరారు. భువనగిరిలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం, రాయగిరిలో స్విమ్మింగ్ పూల్, మహబూబ్‌నగర్‌లోని పాలమూరు యూనివర్సిటీలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో మల్టీపర్పస్ హాల్, హైదరాబాద్ హకీంపేట్ లో అర్చరీ రేంజ్, సింథటిక్ హాకీ ఫీల్డ్, ఎల్.బి.స్టేడియంలో స్క్వాష్ కోర్టు, నేచురల్ ఫుట్‌బాల్ ఫీల్డ్ అభివృద్ధి, సింథటిక్ ట్రాక్, గచ్చిబౌలిలో హాకీ గ్రౌండ్ నవీకరణ, నల్గొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీ-లో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణాలకు రూ.100 కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రి మాండవీయను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే క్రీడా వసతుల మెరుగుకు అన్నివిధాలా కృషి చేస్తోందని... కేంద్ర ప్రభుత్వం నుంచి తగిన సహకారం ఇవ్వాలని సీఎం కోరారు. 2036లో దేశంలో నిర్వహించే ఒలింపిక్స్‌లో కనీసం రెండు ఈవెంట్లు- తెలంగాణలో నిర్వహించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు గతంలో మాదిరే రైలు ప్రయాణాల్లో ఛార్జీ రాయితీ ఇవ్వాలని సీఎం కోరారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఏ.పి.జితేందర్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కేంద్ర పథకాలు, కేంద్ర ప్రాయోజిత పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

# అమరావతి క్వాంటమ్ వ్యాలీ డిక్లరేషన్ ఆమోదం

(మొదటి తరువాయి)

ప్రభుత్వం. ఈ డిక్లరేషన్‌పై సోమవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల ద్వారా క్వాంటం పరిశోధన, ఆవిష్కరణ, ప్రతిభ అభివృద్ధి, మౌలిక సదుపాయాలు అంతర్జాతీయ భాగస్వామ్యాలకు ప్రాధాన్యం ఇవ్వనునట్టు- తెలిపింది ప్రభుత్వం.. దేశంలోపే అతి పెద్ద క్వాంటమ్ వ్యాలీ బెడ్‌గా క్వా చిప్ ఇన్ ను వచ్చే 12 నెలల్లో అమరావతిలో ఏర్పాటు చేస్తున్నట్టు- ఉత్తర్వుల్లో తెలిపింది. 2035 నాటికి ప్రపంచ క్వాంటమ్ కేంద్రంగా అమరావతి అభివృద్ధి లక్ష్యంగా పేర్కొంటూ ఉత్తర్వులు ఇచ్చింది. 2026లో ప్రారంభం అయ్యే అమరావతి క్వాంటమ్ అకాడమీ ద్వారా శిక్షణ , ఫెలోషిప్ లు అందజేయాలని నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం..

# ఉమ్మడి జిల్లాలకు పార్టీ ఇన్‌చార్జీల నియామకం

(మొదటి తరువాయి)

ఉంటుందని చెప్పారు. వెంటనే రంగంలోకి దిగాలని ఏఐసీసీ ఇంఛార్జ్ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను టీ-పీసీసీ చీఫ్ నియమించిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా ఉమ్మడి జిల్లా ఇంఛార్జ్‌లను టీ-పీసీసీ చీఫ్ ప్రకటించారు. ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్‌లుగా వంశీచంద్ రెడ్డి - ఖమ్మం, సంపత్ కుమార్ - నల్లగొండ, అడ్లూరి లక్ష్మణ్ - వరంగల్,పొన్నం ప్రభాకర్ - మెదక్, జగ్గారెడ్డి - హైదరాబాద్, కుసుమ కుమార్ - మహబూబ్‌నగర్, అనీల్ యాదవ్ - ఆదిలాబాద్, అద్దంకి దయాకర్ - కరీంనగర్, అజ్మతుల్లా హుస్సేన్ - నిజామాబాద్‌కు నియమితులయ్యారు.

## మరో బాంబు
# పేల్చిన ట్రంప్

(మొదటి తరువాయి)

మినహాయింపులూ ఉండవు' అని ట్రంప్ తన పోస్టులో రాసుకొచ్చారు. బ్రెజిల్ వేదికగా జరుగుతున్న బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు వేళ ట్రంప్ నుంచి ఈ హెచ్చరికలు రావడం సంచలనంగా మారింది.బ్రెజిల్‌లోని రియో డీ జెనీరలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతోంది. ఈ సదస్సుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్ర దాడిని బ్రిక్స్ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఉగ్రదాడులు ఎక్కడ జరిగినా ముక్త కంఠంతో ఖండిస్తున్నామని, టెర్రరిజం ఏ రూపంలో ఉన్న వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశాయి. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. ఈ మేరకు 'రియో డీ జెనీరో డిక్లరేషన్'ను సభ్యదేశాలు విడుదల చేశాయి. 'ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా వ్యతిరేకిస్తున్నాం. క్రాస్ బార్డర్ టెర్రరిజంతోపాటు ఉగ్రమూకలకు నిధులు అందిస్తూ, ఆశ్రయం కల్పించడాన్ని ఖండిస్తున్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో కలిసికట్టుగా ముందుకు వెళ్తాం. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థల పట్ల కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం' అని అందులో పేర్కొన్నాయి. అయితే ఈ తీర్మానంలో ఎక్కడా పాకిస్థాన్ పేరు ప్రస్థావించలేదు.

# భారత్, పాక్‌ను ఒకే త్రాసులో తూకం వేయలేం

(మొదటి తరువాయి)

బాధితురాలిగా ఉంది. ఈ రెండింటినీ ఒకే త్రాసులో తూకం వేయలేం' అని ప్రధాని పేర్కొన్నారు. ఉగ్రవాదులకు మౌనంగా మద్దతు ఇవ్వడం కూడా ఆమోదయోగ్యం కాదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడిని ఖండించడంలో భారతదేశానికి మద్దతుగా నిలిచిన దేశాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ కేసీఆర్ జాగీరా

(మొదటి తరువాయి)

ఆంధ్రజ్యోతి సంస్థలపై బీఆర్ఎస్ శ్రేణులు దాడులు చేసే అవకాశం ఉన్నట్లు వచ్చిన వార్తలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆంధ్రజ్యోతి రాసిన కథనం వాస్తవమని..అన్నారు. తెలంగాణకు ముందు తెలంగాణ తరువాత కేసీఆర్ కుటుంబ ఆస్తులు ఎంత అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబానికి వేలకోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయన్నారు. కేసీఆర్ కుటుంబం తెలంగాణ ఉద్యమంలో ఎన్ని లాఠీ దెబ్బలు తిన్నదంటూ కేంద్రమంత్రి ప్రశ్నల వర్షం కురిపించారు. నా కుమారుడు కాస్ట్లీ బట్టలు వేసుకుంటే కేటీ-ఆర్ ఓర్వలేకపోయారు. నా కుమారుడు స్థాయి కంటే కేటీఆర్‌ది తక్కువ స్థాయి. కేసీఆర్ ఉద్యమం చేయకపోయినా ఆంధ్రజ్యోతి రాసింది. కేసీఆర్ తాగి ఫామ్‌హౌస్‌లో పడుకుంటే ఉద్యమాన్ని మీడియా నడిపింది. అప్పుడు ఆంధ్రజ్యోతి మంచిది అయింది. ఇప్పుడు చెడ్డది అయిందా. తెలంగాణ రావాలని కేసీఆర్‌కు మద్దతు తెలిపిన ఏబీఎన్ మీద దాడి చేసి చూడు నీ బీఆర్ఎస్ భవన్‌ను ఏం చేస్తామో తెలుస్తుంది' అంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు. దాడి చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. బీఆర్ఎస్‌కు ఛానల్ ఉందని.. ఆ ఛానల్‌కు చుక్కలు చూపిస్తామంటూ వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని స్థాయిలో ఉందని కేంద్రమంత్రి బండి విరుచుకుపడ్డారు. కాంగ్రెస్‌కు కేసీఆర్ కుటుంబం మీద ఎందుకు అంత ప్రేమ ఉందని నిలదీశారు. కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్టు చేయడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు ఈ వ్యవహారంపై బీజేపీ నూతన అధ్యక్షులు రామచందర్ రావు కూడా స్పందించారు. బీఆర్ఎస్ నేతలు బరితెగించి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మీడియా సంస్థలపై దాడి చేశారో ఖబడ్దార్.. టీ- న్యూస్ అంతు చూస్తామంటూ హెచ్చరించారు.

# అక్బరుద్దీన్‌కు హైడ్రా మినహాయింపు ఇచ్చిందా?

(మొదటి తరువాయి)

చదువుతున్నారని చెప్పి మినహాయింపు ఇవ్వడం మూర?త్వమని విమర్శించారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో పేదలు కట్టుకున్న గుడిసెలను కూల్చిన అధికారులే, అక్రమంగా నిర్మించిన కళాశాలపై మాత్రం నోటీసు ఇవ్వకుండా మౌనంగా ఉండటం దారుణమన్నారు. "ఒవైసీ కుటుంబానికి విలువ ఉందా? పేదల ప్రాణాలకు విలువ లేదా?" అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. మీడియా సంస్థలపై దాడులకు తెగబడుతున్న బీఆర్ఎస్ నేతలపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. "రేవంత్ రెడ్డి%శా% నిన్ను అకారణంగా జైల్లో వేసిన సంగతి మర్చిపోయావా? ఇప్పుడు బీఆర్ఎస్‌తో కుమ్మక్కైపోయావా?" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "మీకు దమ్ముంటే ఏబీఎన్, ఆంధ్రజ్యోతి మీద దాడి చేసి చూడండి. రెండు గంటల్లోనే టీ న్యూస్ కార్యాలయ పరిస్థితి చూస్తారు" అంటూ బీజేపీ యువ మోర్చా కార్యకర్తల సన్నద్ధతను తెలిపారు. అభివృద్ధి పనులపై మాట్లాడుతూ, కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో గత ఆరేళ్లలో 20 వేల కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చామని, 291 కోట్ల సీఐఆర్ఎఫ్ నిధులతో 1341 కిలోమీటర్ల రోడ్లు నిర్మించామని వివరించారు. ఎన్నికల తరువాత అభివృద్ధి, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడమే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్, కేటీఆర్ జాగీర్ కాదని, ప్రజాస్వామ్యాన్ని, మీడియా స్వేచ్ఛను కాపాడేందుకు బీజేపీ ముందుంటుందని బండి సంజయ్ స్పష్టం చేశారు.

## 2025 జూలై 8, మంగళవారం తెలుగు పంచాంగం




మాసం- పక్షం
మాసం: ఆషాఢమాసం (అమాంత)
పక్షం: శుక్లపక్షం
తిథి
త్రయోదశి: జూలై 7, రాత్రి 8:45 నుండి జూలై 8, సాయంత్రం 7:12 వరకు
చతుర్దశి: జూలై 8, సాయంత్రం 7:12 నుండి జూలై 9, సాయంత్రం 6:06 వరకు
నక్షత్రం
జ్యేష్ఠ: జూలై 7, ఉదయం 12:37 నుండి జూలై 8, ఉదయం 11:15 వరకు
మూల: జూలై 8, ఉదయం 11:15 నుండి జూలై 9, ఉదయం 10:09 వరకు
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:14- 5:02
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:56- 12:48
అశుభ సమయాలు
రాహుకాలం: మధ్యాహ్నం 3:31- 5:06
యమగండం: మధ్యాహ్నం 9:08 - 10:42
దుర్ముహూర్తం: మధ్యాహ్నం 12:19 - 1:11
వర్జ్యం: రాత్రి 6:58 - 8:47

## దేవరకొండలో ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం



**దేవరకొండ, జూలై 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్**

దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్ హాజరై, "ఒకప్పుడు మాదిగ అని చెప్పుకోవడానికి భయపడేవారు, కానీ ఈరోజు గర్వంగా చెప్పుకునే స్థితికి రావడం మందకృష్ణ మాదిగ గారి పోరాట ఫలితమే" అని పేర్కొన్నారు. 1994 జూలై 7న ప్రకాశం జిల్లా ఇరుముడి గ్రామంలో మందకృష్ణ మాదిగ గారు ఎమ్మార్పీఎస్ స్థాపించిన తర్వాత, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం విస్తరించింది. ఎస్సీ వర్గీకరణ, ఆరోగ్యశ్రీ, వికలాంగుల హక్కులు, మహిళల రక్షణ, తెల్ల రేషన్ కార్డు వంటి అనేక సమస్యలపై ఉద్యమం ద్వారా పరిష్కారాలు సాధించారని శ్రీకాంత్ జాంభవ్ వివరించారు. 2024లో సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుమతినిచ్చిన తీర్పు ఉద్యమ విజయానికి నిదర్శనమని అన్నారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కటింగ్, వృద్ధాశ్రమాల్లో, హాస్పిటళ్లలో ఆహారం, పండ్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎర్ర ఆంజనేయులు, మతంగి జాన్, వంశీ, రమేష్, గణేష్, కిషోర్ తదితర ఎంఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు ఉచిత ట్యూషన్ సెంటర్




**కల్వకుర్తి, జూలై 7(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

కల్వకుర్తి మండల పరిధిలోని రాచూరు గ్రామంలో బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో చెన్నయ్య అధ్యక్షత న సమావేశం జరిపి విశ్వ మానవ సంక్షేమ సంఘం వారిచే ఉచిత ట్యూషన్ సెంటర్ ఏర్పాటు చేశారు విశ్వ మానవ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మస్తాన్ రావు మరియు బాలోత్సవ కమిటి రాష్ట్ర కార్యదర్శి సోమయ్య ముఖ్య అతిధులుగా హాజరై వారు మాట్లాడుతూ ' విద్యార్థులు చదువుతో పాటు మానవీయ విలువలు పెంపొందించు కోవాలని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు , 'క్విజ్ కథలు 'చిత్రలేఖము అన్నీ నేర్చుకుని ప్రైవేటుకు దీటుగా ఎదగాలని తల్లితండ్రులు కష్టపడి చదివిస్తున్నారు. బాగా చదువుకుని ప్రయోజకులై కుటుంబానికి దేశానికి మంచి పేరు తేవాలి అని అన్నారు సమాజంలో గౌరవంగా బ్రతకాలని అని అన్నారు
ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ పత్రిక ఎడిటర్ కె.వెంకటేశ్వర్లు బాల ఉత్సవ కమిటీ కల్వకుర్తి కమిటీ వెంకటయ్య సభ్యులు పాండు' టూటర్ జి. కృష్ణయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో ఉచిత కంటి వైద్య శిబిరం

● సుంకిరెడ్డి ఆధ్వర్యంలో నిరంతరంగా కొనసాగుతున్న సేవా కార్యక్రమం




**కల్వకుర్తి, జూలై 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కల్వకుర్తి పట్టణంలోని సీకేఆర్ ఫంక్షన్ హాల్‌లో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం మూడవ రోజుకు చేరుకుంది. ఈ శిబిరాన్ని టాస్క్- సీవోవో, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సందర్శించారు. "కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి పేదవాడికి చూపును అందించడమే మా లక్ష్యం" అని ఆయన పేర్కొన్నారు. ఈ రోజు దాదాపు 700 మంది శిబిరాన్ని సందర్శించగా, 550 మందికి కంటి పరీక్షలు, 350 మందికి ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశారు. అలాగే 30 మంది పేషెంట్లను కంటి శు క్లాల శస్త్రచికిత్స కోసం ఎంపిక చేశారు. ఎంపికైన వారికి రేపటి నుండి శస్త్రచికిత్సలు ప్రారంభం కానున్నాయి. ఈ కార్యక్రమంలో రచ్చ శ్రీరాములు, యూసఫ్ బాబా, మల్లయ్య, గణేష్, శ్రీపతి, శేఖర్, రవి, యాదయ్య, శ్రీను, నాగిళ్ల శివ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## కొంపల్లిలో అభివృద్ధి పనులకు 12 కోట్ల ప్రతిపాదనలు

● కాలనీల సమస్యలపై స్పందించిన కూన శ్రీశైలం గౌడ్ సీఎండీ శ్రీదేవికి వినతిపత్రం




**కొంపల్లి, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి మున్సిపాలిటీలో పలు కాలనీలు అభివృద్ధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్ ఈ సమస్యలను మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన శ్రీశైలం గౌడ్, దేవేందర్‌తో కలిసి సీఎండీ శ్రీదేవిను కలిసి రూ. 12 కోట్ల అభివృద్ధి పనుల ప్రతిపాదనలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఎండీ శ్రీదేవి సానుకూలంగా స్పందిస్తూ, త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా కొంపల్లి, దుండిగల్ మున్సిపాలిటీలలో, నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పనితీరుపై కూడా చర్చ జరిగింది. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని సీఎండీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీపై అవగాహన

● భూధార్ కార్డు, కేంద్ర పథకాల కోసం తప్పనిసరి: వ్యవసాయ అధికారులు



**మాడుగుల, జూలై 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

మాడుగుల మండలంలోని నాగిళ్ల రైతు వేదికలో ఫార్మర్ రిజిస్ట్రీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి డి. అరుణకుమారి మాట్లాడుతూ, "ప్రతి రైతు ఫార్మర్ రిజిస్టర్ ఐడి తప్పనిసరిగా పొందాలి. ఇది భూధార్ కార్డు పొందేందుకు, అలాగే కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధి కోసం అవసరం" అని తెలిపారు. రైతులు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు జిరాక్స్, ఆధార్ లింక్ ఉన్న మొబైల్తో తమ రైతు వేదిక వద్ద వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం పిఎం కిసాన్, ఇతర పథకాల అమలుకు ఫార్మర్ ఐడి ఆధారంగా లబ్ధి కల్పించనుంది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రాజేష్ నాయక్, రైతులు పాల్గొన్నారు.

## లింగరావుపల్లిలో రక్తదాన శిబిరం

● రక్తదాతలే ప్రాణదాతలు:లయన్స్ గవర్నర్ మహేందర్ రెడ్డి



**తలకొండపల్లి, జూలై 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

తలకొండపల్లి మండలంలోని లింగరావుపల్లి గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో హెలెన్ కెల్లర్ వారోత్సవాల సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. లయన్స్ క్లబ్ జిల్లా 320ఏ గవర్నర్ లయన్ డా. జి. మహేందర్ కుమార్ రెడ్డి, ఎల్సిఐఎఫ్ ఏరియా లీడర్ మాజీ గవర్నర్ డా. జి. చెన్న కిషన్ రెడ్డి కలిసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, "రక్తదాతలే ప్రాణదాతలు. ప్రతి యువతీ యువకుడు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలి" అని పిలుపునిచ్చారు. రక్తదానం చేసిన యువతులను అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ శిబిరంలో 36 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో జోన్ చైర్మన్ జూలూరి లింగయ్య, క్లబ్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, కార్యదర్శి గంప శ్రీను, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా చైర్మన్ ఎం. అంజయ్య, ఓంకారం, జూలూరు రమేష్, రక్తదాత బి. అంజిరెడ్డి, క్లబ్ సభ్యులు పాండు రెడ్డి, పండుగ అంజయ్య, మోహన్ రెడ్డి, గట్ల కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ భవనం పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.



**షాద్ నగర్, జూలై 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలంలోని చేగూర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పీఏసీఎస్) నూతన భవన నిర్మాణనికి,గోదాం నికి భూమి పూజ చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్,ఉమ్మడి జిల్లా డి సీసి బిచైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 14వ వారంలోకి అన్నప్రసాద వితరణ




**షాద్ నగర్, జూలై 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

పట్టణంలోని శ్రీ శివ మారుతి అయ్యప్ప గీతా అయ్యప్ప మందిరంలో కల్పవృక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం నిర్వహించే అన్నదాన కార్యక్రమం ఈ రోజు 14వ వారంలోకి అడుగుపెట్టింది. అక్షయ వెజిటబుల్స్ బొబ్బిలి రమేశ్, చెన్నరవు చంద్రుడు ఈ వారానికి అన్నప్రసాద వితరణ దాతలుగా సేవలందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "అన్నదానం అన్ని దానాలలో శ్రేష్ఠమైనది. అన్నం పరబ్రహ్మ స్వరూపం" అని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని నిరంతరంగా నిర్వహిస్తున్న నాగిళ్ల కుమారస్వామికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ సేవా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పుట్టినరోజులు, శుభకార్యాల సందర్భంగా అన్నప్రసాద వితరణ చేయాలనుకునే దాతలు ఆలయ నిర్వహకులను సంప్రదించవచ్చు అని సూచించారు. ఈ కార్యక్రమంలో లష్కర్ ఆంజనేలు, రేటికల్ నందీశ్వర్, దాస కృష్ణయ్య, నాగిళ్ల ప్రమీల, నాగిళ్ల కిషోర్, నాగిళ్ల సుభాషిణి, మల్లికార్జున్, మోగి శ్రీధర్, అగ్గనూరు నందు, కజ్జం శ్రీనాథ్, పాండు, దేవదాస్, ఆలయ మేనేజర్ రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్దండలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం





**వెల్దండ, జూలై 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

వెల్దండ బస్టాండ్ ఆవరణలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. గ్రామ కమిటీ అధ్యక్షుడు కొప్పు గెల్వాయ్య జెండా ఆవిష్కరించారు. ఆడెపు నాగార్జున మాదిగ, చెర్కూర్ మద్దిలేటి మాదిగ తదితరులు పాల్గొని మందకృష్ణ మాదిగ సేవలను కొనియాడారు. అనంతరం జన్మదిన వేడుకలు, పండ్ల పంపిణీ నిర్వహించారు.

# మాజీ ఎంపీపీ బుగ్గయ్య గౌడ్ సేవలు చిరస్మరణీయం....

● ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



కడ్తాల్,జులై 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, దివంగత మాజీ ఎంపీపీ బుగ్గయ్య గౌడ్ ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం కడ్తాల్ మండలంలోని ఎక్వాయిపల్లి గ్రామంలో బుగ్గయ్య గౌడ్ నాలుగో వర్ధంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధిగా, కాంగ్రెస్ పార్టీ నాయకునిగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. కుటుంబ సభ్యులు మాజీ ఎంపిటిసి పాలకూర్ల ఉమావతి, కుమారులు రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రవికాంత్ గౌడ్ కర్ణాకర్ గౌడ్ లను పరామర్శించారు. కుటుంబ పెద్ద దూరమైతే ఆ బాధ ఎలా ఉంటుందో తాను అర్థం చేసుకోగలనని మీరు అధైర్య పడోద్దని రాజకీయంగా అన్ని విధాలుగా తాను అండగా ఉంటానని ఆయన హామీనిచ్చారు. తండ్రి స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజాసేవలో కుటుంబం నిమగ్నం కావాలన్నారు. బుగ్గయ్య గౌడ్ లేని లోటు గ్రామానికి, పార్టీ కే కాక వ్యక్తిగతంగా తనకు తీరని లోటు గా ఉందని ఆయన ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాసేవలో ప్రతి ఒక్కరూ బుగ్గయ్య గౌడ్ ను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పిసిసి మెంబర్ ఆయిల్ శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీటీసీలు శ్రీనివాస్ రెడ్డి,చేగురి వెంకటేష్,మాజీ సర్పంచ్ యాట నరసింహ, కాంగ్రెస్ నాయకులు రమేష్, బాబు, శంకర్, రాజు యాదయ్య,మల్లయ్య,చంద్రయ్యలు పాల్గొన్నారు.

# ఫార్మాసిటి భూసేకరణ రైతులకు న్యాయం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం



మహేశ్వరం,జులై 7 (నీలగిరి ఎక్స్ ప్రెస్):
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలంలో ఫార్మాసిటి ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కీలకపాత్ర పోషించింది.మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేకంగా చేపట్టిన చర్యలతో,నష్టపోయిన రైతులకు ఎకరా భూమికి గుంట చొప్పున భూమిని ఇవ్వాలన్న విజ్ఞప్తిని ప్రభుత్వం అంగీకరించింది.అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు రైతులకు పట్టాలు పంపిణీ చేయబడిన విషయం తెలిసిందే.ప్రస్తుతం ఆ పట్టాలకు ప్లాట్ నంబర్లు కేటాయించ బడుతుండటంతో,కందుకూరు మండల బీఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కందుకూరు మండల బీఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ, ఉద్యోగులకు నూతన ఆరోగ్య భద్రత కార్డులు జారీ చేయాలి

● తపస్ సభ్యత్వ అభియాన్‌లో పూజరి రమేశ డిమాండ్



మంచాల, జూలై 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)
మంచాల మండలంలోని పాఠశాలల్లో తపస్ సభ్యత్వ అభియాన్ రెండవ రోజు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా తపస్ ప్రధాన కార్యదర్శి పూజరి రమేశ మాట్లాడుతూ, "ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులకు నూతన ఆరోగ్య భద్రత కార్డులు వెంటనే జారీ చేయాలి. అన్ని ఆసుపత్రుల్లో అన్ని రోగాలకు ఉచిత వైద్యం అందే విధంగా ఈ కార్డులు ఉండాలి" అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే, పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేసి, పీఆర్సీ అమలు, బిల్లుల చెల్లింపులు తక్షణమే చేపట్టాలని కోరారు. తపస్ సంఘం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉందని, అందుకు టీపీయూఎస్ సభ్యత్వం ద్వారా మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున సభ్యత్వం నమోదు చేయడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో తపస్ మంచాల మండల శాఖ అధ్యక్షుడు రావుల శివ కుమార్, ప్రధాన కార్యదర్శి మాధవరం రవీందర్ రావు, మండల నాయకులు చీర ఐలయ్య, కావలి దత్తాత్రేయ తదితరులు పాల్గొన్నారు.

# ఖిల్లా ఘన్పూర్‌లో టీఎస్ఎస్ఓ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం

ఖిల్లా ఘన్పూర్, జులై 7 (నీలగిరి ఎక్స్ ప్రెస్):
ఖిల్లా ఘన్పూర్ మండల కేంద్రంలో తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ (టీఎస్ఎస్ఓ) ఆధ్వర్యంలో.. సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షులుగా శివ,ఉపాధ్యక్షులుగా పుష్ప,కార్యదర్శిగా సాయి, సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌లుగా శ్రీలత,శిరీషలను నియమించారు.అలాగే సాయి తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ కమిటీ మెంబర్‌గా ఎంపికయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధికార ప్రతినిధి మానాజీపేట రమేష్ గౌడ్ మరియు స్టేట్ జనరల్ సెక్రటరీ బెస్త యాదగిరి మాట్లాడుతూ:-



విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికితీసి,ని సన్మార్గంలో నడిపిస్తూ,వారి హక్కుల కోసం పోరాడేలా తయారు చేయడం – తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ యొక్క ముఖ్య లక్ష్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు భారీగా పాల్గొన్నారు.

# సునీల్ రావు ఆస్తులపై ఏసీబీ విచారణ జరిపించాలి

● మున్సిపల్ ఎన్నికలకు సిపిఐ సిద్ధంగా ఉండాలి
● నగర కార్యవర్గ సమావేశంలో తీర్మానం

కరీంనగర్, జూలై 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)
కరీంనగర్ మాజీ మేయర్ సునీల్ రావు అక్రమ ఆస్తులపై ఏసీబీ విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి. సోమవారం బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో న్యాలపట్ల రాజు అధ్యక్షతన జరిగిన సిపిఐ నగర కార్యవర్గ సమావేశంలో ఈ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "స్మార్ట్ సిటీ పనుల్లో అవినీతి రాజ్యమేలింది. టీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు నోరు మెదపని సునీల్ రావు, బీజేపీలో చేరిన తర్వాత అవినీతి ఆరోపణలు చేయడం హాస్యాస్పదం" అని విమర్శించారు. జంక్షన్లలో రోడ్లు, డ్రైనేజీలు, వీధిదీపాలు, పార్కులు, ఫుట్‌పాత్‌లు, మానేరు రివర్ ఫ్రంట్, తీగల వంతెన వంటి పనుల్లో నాణ్యత లేకుండా పర్సెంటేజీల రాజ్యం నడిచిందని ఆరోపించారు. 'ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న ఆస్తుల



వివరాలను ప్రజల ముందు ఉంచి నిజాయితీ నిరూపించుకోవాలి" అని సునీల్ రావును సురేందర్ రెడ్డి సవాల్ చేశారు. అలాగే, మున్సిపల్ ఎన్నికలకు సిపిఐ శ్రేణులు సిద్ధంగా ఉండాలని, కార్పొరేషన్‌పై సిపిఐ జెండా ఎగరేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అసమర్థంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. అర్హులైన వారికి ఇండ్లు, స్థలాలు ఇవ్వకపోతే ప్రజా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పైడిపల్లి రాజు, బీర్ల పద్మ, కొట్టి అంజలి, గామినేని సత్తయ్య, కసి బోసుల సంతోష్ చారి, నునావతు శ్రీనివాస్, నూరి రమేష్, ఎస్. రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

మహేశ్వరం,జులై 7 (నీలగిరి ఎక్స్ ప్రెస్):
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కల్వకోల్ గ్రామం లో ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం పద్మ శ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ 60 వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని కల్వకోల్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండని కుమార్ మాదిగ ఉప అధ్యక్షుడు పెంజర్ల భాస్కర్ మాదిగ , కొండని మహేందర్ మాదిగ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మహేశ్వరం మండల ఇంచార్జీ బక్కని రవి మాదిగ మాట్లాడుతూ ... ఎమ్మార్పీఎస్ ఉద్యమం కేవలం మాదిగల ప్రయోజనాల వరకే పరిమితం కాకుండా అన్ని అణగారిన కులాల సంక్షేమం కోసం కృషి చేసింది అని అన్నారు. అందులో భాగంగానే ఆరోగ్య శ్రీ, ఆసరా పెంక్షనులు, రేషన్ బియ్యం పెంపు, తెలంగాణ అమరుల ఉద్యోగాలు , మహిళల కోసం పాస్ట్ ట్రాక్ కోర్టులు మొదలైనవి ఎమ్మార్పీఎస్ పోరాడి సాధించింది అని అన్నారు.ఈ ఫలితాలు అన్ని వర్గాలు పొందుతున్నారు అని అన్నారు. అందువల్ల సమస్త అణగారిన కులాలకు కేంద్ర బిందువుగా ఎమ్మార్పీఎస్ నిలుస్తుంది అని అన్నారు. మూడు దశాబ్దాలుగా ఏబిసిడి వర్గీకరణ కోసం పోరాటం చేసి ఏబిసిడి వర్గీకరణ సాధించాం అని అన్నారు. అదే విధంగా మహేశ్వరం మండలం కేంద్రంలో అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, మంద కృష్ణ మాదిగ జన్మదిన ఉత్సవాలు పెద్ద ఎత్తున



నిర్వహించారు. నిర్వహించిన గ్రామాలు..కల్వకోల్, మాన్సన్ పల్లి,పెండ్యాల, దుబ్బచర్ల, గట్టుపల్లి, సుభాన్పూర్,మాణిక్యమ్మ గూడ, అమీర్పేట, గొల్లూరు ,నాగిరెడ్డి పల్లి,తుమ్మలూరు తదితర గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ, ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు ఎర్ర కృష్ణ మాదిగ, తొంట జంగన్న మాదిగ, కుమార్ మాదిగ, సంతోష్ మాదిగ, శ్రీకాంత్ మాదిగ, మల్లేష్ మాదిగ, అర్జున్ మాదిగ, శంకరయ్య మాదిగ, గణేష్ మాదిగ, ఆరడి వెంకటేష్ యాదవ్, శాయిని జైపాల్ రెడ్డి, బొజ్జం కిస్టయ్యా యాదవ్, పులిమామిడి పార్వతాల్ గౌడ్,బక్కని అశోక్, రామకృష్ణ గౌడ్, కొండని శేఖర్, బడుసు నాగరాజు, మల్లేష్ యాదవ్, రాములు మాదిగ, తిరుమలి కృష్ణ, తిరుమలి జంగయ్య , ప్రేమరాజ్, పెంజర్ల రాఘవేందర్, శ్రీకాంత్, ఎర్ర నవీన్ కుమార్, బావయ్య, కొండని శ్రీను, చంద్రయ్యా తదితరులు పాల్గొన్నారు.

# చిగిరింత నరసింహా రెడ్డి చేతుల మీదుగా వి.ఎస్.కేర్ హాస్పిటల్ ప్రారంభం




బాలాపూర్,జూలై 7(నీలగిరి ఎక్స్ ప్రెస్):
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ ఎక్స్ రోడ్డులో నూతనంగా నిర్మించిన వి.ఎస్.కేర్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి హాస్పిటల్‌ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి,పోరెడ్డి భాస్కర్ రెడ్డి,పెద్దబావి సుదర్శన్ రెడ్డి,గజ్జెల రాంచందర్,హాస్పిటల్ యాజమాన్యంలో డా.రామ్ ప్రదీప్ మరియు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.హాస్పిటల్ ప్రారంభం సందర్భంగా మల్టీస్పెషాలిటీ సేవలపై సిబ్బంది అవగాహన కల్పించారు.ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు హాస్పిటల్ అధికారి డా.రామ్ ప్రదీప్ సంకల్పం ప్రకటించారు.

# నాణ్యతతో రోడ్డు పనులు పూర్తిచేయాలని అధికారులకు సబితా ఇంద్రారెడ్డి ఆదేశాలు

●పెద్దమ్మ తాండ నుండి కొత్తూరు రోడ్డుపనులు పరిశీలించిన సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం,జులై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని పెద్దమ్మ తాండ నుండి కొత్తూరు వరకు మంజూరైన రోడ్డుపనులను మాజీ మంత్రి,మహేశ్వరం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి ఈ రోజు పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ:-గ్రామస్థులు భారీగా రాకపోకల కోసం ఈ మార్గాన్ని ఉపయోగిస్తున్నా రోడ్డుపై గుంతలు,దుమ్ము ధూళితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దీనిని దృష్టిలో ఉంచుకొని నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వీలైనంత త్వరగా పనులను పూర్తిచేయాలని అధికారులను మరియు కాంట్రాక్టర్లను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మీర్పేట్ హనుమాన్ షెడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న సబిత, తీగల



మీర్పేట్ జులై 7 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బురుజు హనుమాన్ దేవాలయం వద్ద నూతన షెడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి తో కలిసి మహేశ్వరం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పుర ప్రముఖులు,మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్లు,ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వేములవాడలో 4.69 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

● పీఎంజిఎస్వై, ఎంపీ నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

వేములవాడ, జూలై 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలోని భీమారం, మేడిపల్లి మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ శ్రీకారం చుట్టారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన (పీఎంజిఎస్వై) పథకం కింద 3.80 కోట్లతో, ఎంపీ నిధుల ద్వారా 89



లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, పీఎంజిఎస్వై వంటి పథకాల ద్వారా రహదారుల నిర్మాణం వేగవంతంగా జరుగుతోందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, నాణ్యమైన అభివృద్ధి పనులు చేపట్టడం తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డ బోయిన గోపి, వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు, కరీంనగర్ పార్లమెంటు కో కన్వీనర్ దశరథం రెడ్డి, మేడిపల్లి మండల అధ్యక్షులు సురేష్, భీమారం మండల అధ్యక్షులు శివకుమార్, మేడిపల్లి మాజీ మండల అధ్యక్షులు ముంజ శ్రీనివాస్, బీజేపీ సీనియర్ నాయకులు ఎస్.ఎన్. రెడ్డి, జలపతి తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండలో గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ పర్యటన

- ఎన్ఐటీ అతిథి గృహంలో గౌరవ వందనం
- బొకే అందజేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**హనుమకొండ, జూలై 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హనుమకొండలో జరిగిన కాకతీయ విశ్వవిద్యాలయ 23వ స్నాతకోత్సవ వేడుక నిమిత్తం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ శర్మ హనుమకొండకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఎన్ఐటీ అతిథి గృహంలో గవర్నర్‌ను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య, నగర మేయర్ గుండు సుధారాణి, కేయూడీఏ ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# శస్త్రచికిత్స అనంతరం ఎంపీ రఘునందన్ రావును పరామర్శించిన బీజేపీ నేతలు



**మహేశ్వరం జులై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం బిజెపి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు మాట్లాడుతూ...ఇటీవల కాలి శస్త్రచికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావుని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ అందెల శ్రీరాములు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు.ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి,మాజీ రంగారెడ్డి రూరల్ జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి,మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్,బీజేపీ సీనియర్ నాయకులు గంగాపురం అమరేందర్ రెడ్డి మరియు జిల్లా దిశ కమిటీ సభ్యుడు అంబోజి శ్రీనివాస్ లు ఎంపీ ని పరామర్శించారు.

# ఈనెల 11న యాచారం ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు



**యాచారం,జూలై 07(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
యాచారం మండల ఆర్యవైశ్య సంఘం సర్వసభ్య సమావేశం సోమవారము ఉదయం 10 గంటలకు చౌదర్పల్లి గేటు దగ్గర రాధాకృష్ణ ఫంక్షన్ హాల్ లో యాచారం మండల అధ్యక్షులు వీరబొమ్మల శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంధ్భంగా శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ... ఈ నెల 11 వ తేదీన ఉదయం 10 గంటలకు యాచారం మండల ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున ఆర్యవైశ్య మహాసభ సంఘం సభ్యులు సమయానికి విచ్చేసి నూతన అధ్యక్ష ఎన్నికలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో యాచారం మండలం ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి సత్యనారాయణ గుప్త, కోశాధికారి అలంపల్లి యాదగిరి గుప్త , రంగారెడ్డి జిల్లా మీడియా కమిటీ చైర్మన్ ప్రొద్దుటూరి .రవీందర్ గుప్త, జిల్లా నాయకులు నాళ్ళ మురళి కృష్ణ గుప్తా , నాళ్ల .నరసింహ గుప్త, విషంశెట్టి సంతోష్ గుప్తా ,ఆలంపల్లి నారాయణ గుప్త ప్రొద్దుటూరి .సురేందర్ గుప్త, కాసం. సురేష్ గుప్తా, గుదేటి శేఖర్ గుప్త, విషంశెట్టి .రాజయ్య గుప్త, అమరవాది శ్రీకాంత్ గుప్త, తడకమల్ల. వేణు గుప్త, అమరవాది. సంతోష్ గుప్త , గుదేటి ప్రవీణ్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మాసిటీలో భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేసిన ఏకైక ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వం



**మహేశ్వరం, జూలై 7(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలంలో ఫార్మాసిటి ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం కీలకపాత్ర పోషించింది. అప్పటి మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తీసుకున్న ప్రత్యేక మద్దతుతో, రైతులకు ఎకరా నష్టానికి ఒక గుంట భూమి చొప్పున ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.
ఆ విజ్ఞప్తిని అంగీకరించిన అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో, భూములు కోల్పోయిన రైతులకు పట్టాలు పంపిణీ చేశారు.
ప్రస్తుతం ఆ పట్టాలకు ప్లాట్ నంబర్లు కేటాయించబడుతున్న సందర్భంలో, కందుకూరు మండల టీఆర్ఎస్ నేతలు మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యేసబితా ఇంద్రారెడ్డికి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల బిఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మకల్ గోకుల్ నగర్‌లో పాఠశాల, అంగన్వాడి కేంద్రాల సందర్శన

- విద్యార్థుల ప్రగతిపై సమీక్ష చేసిన కరీంనగర్ రూరల్ ఎంఈఓ



**కరీంనగర్, జూలై 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ రూరల్ మండలంలోని బొమ్మకల్ గోకుల్ నగర్ పరిధిలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను ఈరోజు రూరల్ ఎంఈఓ కే. రవీందర్ సందర్శించారు. విద్యార్థుల హాజరు, విద్యా ప్రగతి, పాఠశాల వాతావరణం తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్శనలో ఉపాధ్యాయులు, స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం వనరుల వినియోగం, పాఠశాల నిర్వహణ వంటి అంశాలపై చర్చ జరిగింది.

# వావిలాల చెరువుపై బ్రిడ్జి నిర్మాణానికి కృషి

- రైతుల అవసరాన్ని గుర్తించిన బండి సంజయ్
- అధికారులకు ఆదేశాలు



**జమ్మికుంట, జూలై 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట మండల పరిధిలోని వావిలాల చెరువు మత్తడి నుంచి రైతులు తమ పంట పొలాలకు వెళ్లేందుకు బ్రిడ్జి అవసరం ఉందని గుర్తించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఆయన సూచన మేరకు అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటన నిర్వహించి బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు ప్రారంభించారు. రైతుల తరఫున స్పందించిన బండి సంజయ్ గారికి గ్రామ బీజేపీ నాయకులు, మండల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరగోని రాజన్న, కొండ హరీష్, తూడి గణేష్, మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్రావు తదితరులు పాల్గొన్నారు.

# చల్లా పరామర్శ..

**హనుమకొండ జిల్లా జూలై 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పరకాల పట్టణ బిఆర్ఎస్ నాయకులు చేరుపెల్లి శంకర్ తల్లి చేరుపెల్లి శంకరమ్మ మరణించగా ఆమె పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి .ఈ సందర్భంగా కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.
మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో మాజీ ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ సమితి
చెట్టు = అమ్మ
Reg No. 643/2025
Nurture Nature, Promote Wellness

## చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# యూత్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి



**కడ్తాల్, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కల్వకుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సమావేశం రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలంలో అసెంబ్లీ అధ్యక్షుడు దళపతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, పార్టీ సంస్థాగత నిర్మాణం, యూత్ శ్రేణుల పాత్ర, ప్రజలతో అనుసంధానం వంటి అంశాలపై సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి, అభినవ్ రెడ్డి, వెల్దండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మట్ట భరత్ గౌడ్, మండల వైస్ ప్రెసిడెంట్ మహేష్, అనిల్, శివ గౌడ్, సమీర్, దస్తగిరి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఐక్యతకు పాటుపడ్డ మహానేతకు ఘన నివాళి

- బొంతల కళ్యాణ్ చంద్ర



**తిమ్మాపూర్, జూలై 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూరు గ్రామంలో 133, 134 పోలింగ్ బూత్ అధ్యక్షులు జంగపల్లి వినయ్, చిందం అంజి ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర ముఖ్య అతిథిగా హాజరై, చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం కాలనీ చౌరస్తా, పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో బీజేపీ శ్రేణులతో కలిసి 11 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ, "ఒకే దేశం - ఒకే జెండా - ఒకే రాజ్యాంగం" అనే నినాదంతో జమ్మూ కాశ్మీర్ విషయంలో 370 ఆర్టికల్ రద్దు కోసం పోరాడిన డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ దేశ సమగ్రతకు మార్గదర్శకుడిగా నిలిచారని కొనియాడారు. జాతీయవాదం, విద్య, సాంస్కృతిక రంగాల్లో ఆయన చూపిన దిశా నిర్దేశం బీజేపీ ప్రభుత్వానికి ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. మోదీ సర్కార్ "సబ్ కా సాత్, సబ్ కా విశ్వాస్, సబ్ కా వికాస్" మంత్రంతో వికసిత్ భారత్ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్తుందని పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్, నోట్ల రద్దు, జీఎస్టీ, మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ వంటి చారిత్రక నిర్ణయాలు దేశ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేశాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరి శ్రీనివాస్, బండి స్వరాజ్ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# అమ్రాబాద్ మండలంలో మంత్రులకు ఘన స్వాగతం



అమ్రాబాద్, జూలై 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)
అమ్రాబాద్ మండలం మన్నూరు గ్రామానికి తెలంగాణ రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు పర్యటనకు విచ్చేయగా, హాజీపూర్, మున్ననూరు గ్రామాల్లో వారికి టిపిసిసి ఉపాధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ గారు మంత్రులతో కలిసి స్థానిక అభివృద్ధి అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలి-తపస్ వనపర్తి



వనపర్తి,జులై 7 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):
తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం వనపర్తి మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బాలుర బాలికల ఉన్నత పాఠశాలలతో పాటు వివిధ ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులతో తపస్ సభ్యత్వా నమోదు కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వేముల అమరేందర్ రెడ్డి, విష్ణువర్ధన్లు మాట్లాడుతూ జిహెచ్ఎంలు, ఎస్ జి టి ఎస్ ఎ ల ప్రమోషన్ల షెడ్యూల్ను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షురాలు కరుణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరప్రసాద్ గౌడ్ తపస్ సీనియర్ సభ్యులు సుదర్శన్అల్ పూరి భాస్కర్ జిల్లా ఉపాధ్యక్షులు మనోహర్ గౌడ్ జిల్లా మీడియా కన్వీనర్ శశివర్ధన్ వనపర్తి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాములు, ప్రభాకర్, జిల్లా కార్యదర్శి మదన్లాల్ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణ ప్రసాద్ గారు జిల్లా టెక్నికల్ కోకన్వీనర్ నరేష్ తదితరులు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు.



సోమవారము కరీంనగర్ కలెక్టరేట్ ప్రజావాణిలో వివిధ సమస్యల పైన ప్రజల యొక్క వినతి పత్రాలను స్వీకరిస్తున్న అధికారులు.

## మంఖల్ గ్రామంలో అంగన్వాడి సెంటర్లో స్టేషనరీ పంపిణీ చేసిన లావణ్య జగన్

- బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు తెలంగాణ ఉద్యమ మహిళ నాయకురాలు



మహేశ్వరం,జులై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం మంఖల్ గ్రామంలో.. బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం నియోజకవర్గం ఉపాధ్యక్షురాలు ఆధ్వర్యంలో. చిన్నారులకు స్టేషనరీ పలకలు వివిధ రకాల స్టేషనరీలు పంపిణీ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది అంతేకాకుండా తల్లిదండ్రులు మరియు ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ మహేశ్వరం తుక్కుగూడ కాంట్రాక్టర్ అంగన్వాడి మంఖల్ సి డి పి ఓ శాంతి శ్రీ సూపర్వైజర్ విద్యావతి అంగన్వాడీ టీచర్స్ జి నిర్మల, కే వెంకటేశ్వరి, టీ మమత, హెల్పర్స్ ు- పద్మ, ప్రియాంక, పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# నిరుద్యోగులు, యువత (డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ తెలంగాణ)ను సద్వినియోగం చేసుకోవాలి.

- నిరుద్యోగికి, పారిశ్రామికవేత్తలకు మధ్య వారధిగా ఏఐ సాంకేతికతతో డిట్ ను రూపొందించారు.
- వనపర్తి ఎమ్మెల్యే తూడిమేగారెడ్డి.



వనపర్తి,జులై 7 (నీలగిరి ఎక్స్ ప్రెస్) :
నిరుద్యోగ యువత డిట్ (డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్- తెలంగాణ) ను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి సూచించారు. సోమవారం ఐ.డి.ఓ.సి సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమలు, వాణిజ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డిట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి శాసన సభ్యులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, పరిశ్రమల శాఖ అధికారి జ్యోతి, ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎస్.ఎన్. అర్జున్ కుమార్, టాస్క్ మేనేజర్ సిరాజ్ తో కలిసి డిట్ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ చదువుకున్న యువత తమ చదువు, నైపుణ్యానికి సంబంధించిన ఉద్యోగం ఎక్కడ దొరుకుతుందో తెలియక నిరుద్యోగులుగా మిగిలిపోతుంటారని, అదే సమయంలో పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యవంతులు ఎక్కడున్నారో వెతికి పట్టుకోవడంలో వారికి ఇబ్బందులు ఉంటాయన్నారు. అందువల్లనే ఈ సమస్యను తీర్చడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నిరుద్యోగికి, పారిశ్రామిక వేత్తలకు మధ్య వారధిగా ఎ.ఐ. సాంకేతికతతో డి ట్ ను రూపొందించడం జరిగిందన్నారు. నిరుద్యోగ యువత అందరూ డిట్ లో లాగిన్ అయి గుర్తింపు కార్డు పొందాలని తద్వారా రానున్న 5 సంవత్సరాల్లో వనపర్తి జిల్లాలోని 10 వేల మందికి ప్రైవేట్ రంగంలో ఉపాధి కల్పించేందుకు ప్రణాళికలు చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం, పరిశ్రమలు వాణిజ్య శాఖ ద్వారా, రాష్ట్రంలోని యువతకు ఎటువంటి ఖర్చు లేకుండా వారి ఉపాదిని పెంపొందించడం ద్వారా వారిని శక్తివంతం చేయడానికి డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్- తెలంగాణ (డి ట్) ను తీసుకువచ్చిందన్నారు.

ఈ వినూత్న ఏఐ- ఆధారిత ఆన్లైన్ ప్లాట్ఫారమ్ ఉద్యోగార్థులకు, యజమానులకు మధ్య కీలకమైన వారధిగా పనిచేస్తుందని, యువత యొక్క ప్రత్యేక నైపుణ్యాలకు అనుగుణంగా జాబ్ మ్యాచింగ్ ప్రక్రియను సులభతరం చేస్తుందన్నారు. డిట్ రెజ్యూమ్ ల తయారీలో ఉద్యోగార్థులకు మార్గనిర్దేశం చేస్తుందనీ, డిట్ ఉద్యోగార్థుల విద్యా ప్రయాణాల ఆధారంగా ఉద్యోగ అవకాశాల కోసం నోటిఫికేషన్లను అందిస్తుందని, అదనంగా ఇది అందుబాటులో ఉన్న ఇంటర్న్ షిప్స్, అప్రెంటిస్షిప్ అవకాశాలను హైలైట్ చేస్తుందనీ, యువకులు వారి రంగాలలో ఆచరణాత్మక అనుభవాన్ని పొందడం సులభం చేస్తుందన్నారు. డి ట్ ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తుందని, జాబ్ మేళాలను సమర్థవంతంగా నిర్వహించడాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. తెలంగాణలో ఒక శక్తివంతమైన ఉద్యోగ మార్కెట్ ను సృష్టిస్తుందన్నారు. యువత నైపుణ్యాలను పెంపొందించుకొనుట డిట్ ఉద్యోగ అవకాశాలతో వ్యక్తులను కనెక్ట్ చేయడమే కాకుండా నైపుణ్య అభివృద్ధికి విలువైన వనరులను కూడా అందిస్తుందని, నైపుణ్య అంతరాలను ట్రాక్ చేయడంలో ప్లాట్ఫారమ్ కీలక పాత్ర పోషిస్తుందని, ఇది నైపుణ్య శిక్షణా కోర్సుల సమగ్ర వివరాలను అందించడానికి ఉద్యోగార్థులకు సహాయపడుతుందన్నారు. పరిశ్రమ డిమాండ్లకు అనుగుణంగా వారి సామర్థ్యాలను అప్గ్రేడ్ చేయడానికి వినియోగదారులకు సహాయపడుతుందని ఎమ్మెల్యే మెగా రెడ్డి అన్నారు. డిట్ ప్లాట్ఫారమ్ వెబ్సైట్, ఆండ్రాయిడ్ మరియు ఐ ఓ ఎస్ అప్లికేషన్ల ద్వారా యాక్సెస్ చేయవచ్చు. ఎన్రోల్మెంట్, జాబ్ పోస్టింగ్లు, జాబ్ అలర్ట్లు, హెచ్ ఆర్ లతో చాట్ చేయడం , ఇంటర్వ్యూలు వంటి ఇతర ఫీచర్లతో సహా ప్రక్రియ అంతటా ఉద్యోగ అన్వేషకులకు యజమానులకు ప్లాట్ఫారమ్ వలె సహాయం చేస్తుందన్నారు. డిట్ ద్వారా తెలంగాణ ప్రభుత్వం నైపుణ్యం కలిగిన, ఉపాధి కల్పించగల డైనమిక్ వర్క్ ఫోర్సును ప్రోత్సహించడానికి కట్టుబడి ఉందన్నారు. డిట్ ని సమర్థవంతంగా అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం వివిధ శాఖలకు చెందిన అధికారులను అంటే పరిశ్రమల శాఖ, సాంకేతిక విద్యాశాఖ, కళాశాల విద్యాశాఖ, ఉపాధి శిక్షణ విభాగం, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జసహకారంతో డి ట్ వింగ్ ను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తుందన్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, పరిశ్రమల శాఖ అధికారి జ్యోతి, ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎస్.ఎన్. అర్జున్ కుమార్, టాస్క్ మేనేజర్ సిరాజ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం..

- మందకృష్ణ మాదిగ 60వ పుట్టినరోజు వేడుకలు



మహేశ్వరం,జులై 7 (నీలగిరి ఎక్స్ ప్రెస్):
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలంలోని దుబ్బచెర్ల గ్రామంలో ఎం.ఆర్.పి.ఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) 31వ ఆవిర్భావ దినోత్సవం మరియు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ 60వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమాన్ని కల్వకోల్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండని కుమార్ మాదిగ, ఉపాధ్యక్షుడు పెంజర్ల భాస్కర్ మాదిగ, కొండని మహేందర్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా మహేశ్వరం మండల ఇంచార్జ్ బక్కని రవి,రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నరసింహ మాదిగ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,ఎం.ఆర్.పి.ఎస్ కేవలం మాదిగల కోసమే కాకుండా అన్ని అణగారిన వర్గాల హక్కుల సాధనకు కృషి చేసిందని అన్నారు. ఆరోగ్యశ్రీ, ఆసరా పెన్షన్లు, రేషన్ బియ్యం పెంపు, తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు, మహిళల కోసం ఫాస్ట్రాక్ కోర్టులు వంటి పలు అభివృద్ధి పథకాల సాధనలో ఎం.ఆర్.పి.ఎస్ కీలకపాత్ర పోషించిందని తెలిపారు. మూడు దశాబ్దాలుగా జరుగుతున్న ఏ,బి,సి,డి వర్గీకరణ పోరాటంలో విజయం సాధించామని పేర్కొన్నారు.ఈ వేడుకలు మహేశ్వరం మండలంలోని కల్వకోల్,మాన్సన్ పల్లి, పెంద్యాల,దుబ్బచెర్ల,గట్టుపల్లి,సుభాన్పూర్,మాణిక్యమ్మ గూడ,అమీర్పేట్,గొల్లూరు,నాగిరెడ్డిపల్లి, తుమ్మలూరు తదితర గ్రామాలలో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.పి.ఎస్ మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ,ఎం.ఎస్.పి మండల అధ్యక్షుడు ఎర్ర కృష్ణ మాదిగ,తొంట జంగన్న మాదిగ,కుమార్ మాదిగ,సంతోష్ మాదిగ,శ్రీకాంత్ మాదిగ,మల్లేష్ మాదిగ,అర్జున్ మాదిగ,శంకరయ్య మాదిగ,గణేష్ మాదిగ,ఆరడి వెంకటేష్ యాదవ్,శాయిని జైపాల్ రెడ్డి,బొజ్జం కిష్టయ్య యాదవ్,పులిమామిడి పార్వతాల్ గౌడ్,బక్కని అశోక్,రామకృష్ణ గౌడ్,కొండని శేఖర్,బడుసు నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులను కలిసిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు

- కరీంనగర్ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న నేతలు



కరీంనగర్, జూలై 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)
కరీంనగర్ జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, ప్రారంభోత్సవాల్లో రాష్ట్ర మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, సహచర శాసనసభ్యులు, పలువురు నాయకులు పాల్గొన్నారు. అభివృద్ధి పనులపై చర్చలు జరిపిన నేతలు, ప్రజాప్రతినిధుల మధ్య సహకారంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న మంత్రి లక్ష్మణ్ కుమార్

- బుగ్గారం వికలాంగుడికి బ్యాటరీ సైకిల్ అందజేత



బుగ్గారం, జూలై 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన వికలాంగుడు దూడ జాన్ గతంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారిని కలిసి బ్యాటరీ సైకిల్ లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని విన్నవించారు. వెంటనే స్పందించిన మంత్రి, సంబంధిత అధికారులతో చర్చించి బ్యాటరీ సైకిల్ మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు సోమవారం రోజున మంత్రివర్యులు, అధికారులు, మండల నాయకులతో కలిసి దూడ జాన్‌కు బ్యాటరీ సైకిల్ అందజేశారు. తాను కోరిన వెంటనే స్పందించి, అవసరాన్ని తీర్చిన మంత్రివర్యులకు జాన్ కృతజ్ఞతలు తెలిపారు.

# కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్‌కు అంతర్జాతీయ స్థాయి అభివృద్ధి




● ఒలింపిక్స్ లక్ష్యంగా విద్యార్థులకు శిక్షణ
● మత్స్య శాఖను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం: మంత్రులు శ్రీహరి, పొన్నం

**కరీంనగర్, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** క్రీడల్లో ప్రపంచ స్థాయిలో రాణించేందుకు విద్యార్థులు శ్రమించాలన్న ఆకాంక్షతో కరీంనగర్ రీజనల్ స్పోర్ట్స్ స్కూల్ అభివృద్ధికి మంత్రులు శ్రీహరి, పొన్నం ప్రభాకర్ శ్రీకారం చుట్టారు. సోమవారం పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన వారు, స్కూల్‌ను ఇంటర్మీడియట్ స్థాయికి అప్‌గ్రేడ్ చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల ప్రతిభను ప్రశంసించిన మంత్రి శ్రీహరి, ఒలింపిక్స్‌లో తెలంగాణ ప్రతినిధులు తయారయ్యేలా శిక్షణ కల్పిస్తామని తెలిపారు. పాత ఆర్ట్స్ కాలేజీ వద్ద ?36 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదుల భవనాన్ని ప్రారంభించిన అనంతరం, అంబేద్కర్ స్టేడియం, ఇండోర్ స్టేడియం, వాకింగ్ ట్రాక్‌లను పరిశీలించారు. స్టేడియం అభివృద్ధిపై మంత్రి పొన్నం వినతిపత్రం సమర్పించారు. రీజనల్ స్పోర్ట్స్ స్కూల్‌లో ?26 లక్షలతో నిర్మించిన స్విమ్మింగ్ పూల్‌ను ప్రారంభించి, విద్యార్థుల ప్రదర్శనను అభినందించారు. జిమ్నాస్టిక్ కోర్టు సందర్శన అనంతరం, ?10 లక్షలతో లైటింగ్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. మత్స్య శాఖను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి శ్రీహరి తెలిపారు. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిని తొలగించేందుకు సమీక్షలు నిర్వహించామని, ఈ ఏడాది 82 కోట్ల చేప పిల్లలను చెరువుల్లో విడుదల చేస్తామని వెల్లడించారు. కరీంనగర్‌లో కోల్డ్ స్టోరేజ్, ఐస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని, మత్స్యకార్మికులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మత్స్య శాఖలో గతంలో జరిగిన అవినీతికి కారణంగా చేప పిల్లల పంపిణీ ఆలస్యం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా లోయర్ మానేరు, మిడ్ మానేరు, ఎల్లంపల్లి చెరువుల ద్వారా చేపల ఉత్పత్తి విస్తరించిందని, రాష్ట్రంలో కరీంనగర్ ప్రథమ స్థానంలో ఉందని తెలిపారు. మార్కెట్ విస్తరణ, ఎగుమతులకు సహకారం అందిస్తామని చెప్పారు. వన మహోత్సవం సందర్భంగా లోయర్ మానేరు డ్యాం పరిసరాల్లో మంత్రులు మొక్కలు నాటారు. సప్తగిరి కాలనీ వాకింగ్ ట్రాక్ వద్ద 2 వేలకు పైగా మహిళలు మొక్కలు నాటారు. మొక్కల సంరక్షణను సామాజిక బాధ్యతగా తీసుకోవాలని మంత్రులు పిలుపునిచ్చారు.

ప్రతి ఇంటి వద్ద ఐదు రకాల మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, విజయరమణారావు, సంజయ్ కుమార్, శాట్ చైర్మన్ శివసేన రెడ్డి, కలెక్టర్ పమేలా సత్పతి, ఇతర అధికారులు, నేతలు పాల్గొన్నారు.

## హెల్త్ వెల్నెస్ సెంటర్ సేవలపై సమీక్ష

● ఉద్యోగులు, పెన్షనర్లు, జర్నలిస్టులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి: డాక్టర్ వెంకటరమణ



**కరీంనగర్, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, పిఓఎంసిహెచ్ డాక్టర్ సన జవేరియాతో కలిసి జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆస్పత్రి ఆవరణలో ఉన్న హెల్త్ వెల్నెస్ సెంటర్ను సందర్శించారు. ఎంప్లాయ్ హెల్త్ స్కీం ద్వారా అందుతున్న సేవలు, పెన్షనర్లు, జర్నలిస్టులకు అందుతున్న అవుట్ పేషెంట్ సేవలు, లాబరేటరీ పరీక్షల ఆన్లైన్ నమోదు, ఫార్మసీ రికార్డులను పరిశీలించారు. సెంటర్‌ను సందర్శించిన వారు, అక్కడికి వచ్చిన సేవాదారులతో మాట్లాడి మందుల లభ్యత, సద్వినియోగంపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. అవసరమైన మందులన్నీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ డాక్టర్ అప్సాన్కు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం పట్టణంలోని ఐదు అల్ట్రాసౌండ్ హాస్పిటల్స్ను తనిఖీ చేశారు. లింగ ఎంపిక నిషేధ చట్టం 1994, నిబంధనలు 1996 ప్రకారం, గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ నేరమని, అతిక్రమిస్తే మూడు సంవత్సరాల జైలు శిక్ష, ?50,000 జరిమానా విధించబడుతుందని హెచ్చరించారు. హాస్పిటల్స్ రికార్డులు నిబంధనల ప్రకారం నిర్వహించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ఎన్‌హెచ్‌ఎం స్వామి, సూపర్వైజర్లు సాబీర్, రమేష్ పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో పోలీస్ డ్యూటీ మీట్ ప్రారంభం

● నైపుణ్యాల ప్రదర్శనకు వేదికగా రాజన్న జోన్ పోటీలు
● కమిషనర్ గౌష్ ఆలం



**కరీంనగర్, జూలై 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంగా రాజన్న జోన్ III స్థాయి తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్ పోటీలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కరీంనగర్, సిద్దిపేట కమిషనరేట్లు, మెదక్, కామారెడ్డి, సిరిసిల్ల జిల్లాల పరిధిలోని పోలీస్ అధికారులు, సిబ్బంది ఈ పోటీల్లో పాల్గొన్నారు. కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నేర దర్యాప్తులో శాస్త్రీయత, విధుల్లో నైపుణ్యం, ప్రతిభ పెంపొందించేందుకు ఈ పోటీలు ఉపయోగపడతాయి. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేందుకు మెలకువలు నేర్చుకునే వేదికగా ఈ డ్యూటీ మీట్ నిలుస్తుంది" అని పేర్కొన్నారు. పోటీల్లో ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్, క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ, పోలీస్ పోర్ట్రైట్, అబ్జర్వేషన్ టెస్ట్, యాంటీ సబొటేజ్ చెక్, కంప్యూటర్ అవేర్‌నెస్, డాగ్ స్క్వాడ్, ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన వారు తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ (జూలైలో వరంగల్)కు ఎంపిక అవుతారని తెలిపారు. పోలీసు వృత్తి నైపుణ్యాల అభివృద్ధికి, సాంకేతిక పరిజ్ఞాన వినియోగానికి, వృత్తిపరమైన సామర్థ్యానికి ఈ పోటీలు దోహదపడతాయని కమిషనర్ పేర్కొన్నారు. రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించి కరీంనగర్ కమిషనరేట్, రాజన్న జోన్కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీంరావు, ఏసీపీలు శ్రీనివాస్ జి, విజయ్ కుమార్, వాసాల సతీష్, వేణుగోపాల్, యాదగిరి స్వామి, రంగ నాయక్, బీడి టీం, డాగ్ స్క్వాడ్ సిబ్బంది, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదర్శ కిరణం మాస పత్రిక ను ఆవిష్కరించిన బీజేపీ నేతలు..



**బషీర్‌బాగ్, జులై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆదర్శ కిరణం మాస పత్రిక బోనాల ప్రత్యేక సంచికను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ లక్ష్మణ్, సికింద్రాబాద్ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు గుండగొని భరత్ గౌడ్, మాసపత్రిక సంపాదకులు వంగాల బాలరాజు గౌడ్ లతో కలిసి ల చేతుల మీదుగా మార్కెట్లోకి విడుదల చేశారు. బీసీల వాణీని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తున్న ఆదర్శ కిరణం మాస పత్రికను వారు అభినందించారు. ప్రజాస్వామ్యంలో పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేయాలని వారు సూచించారు.


## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



**పెద్దకొత్తపల్లి, జూలై 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద మండల ఇన్‌చార్జ్ చెర్లపాటి రాజమౌళి, రామకృష్ణ ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, 30 ఏళ్లుగా బడుగు జీవుల హక్కుల కోసం పోరాటం చేసిన మందకృష్ణ మాదిగ గారిని మరో అంబేద్కర్గా అభివర్ణించారు. ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిడి గొండ కృష్ణయ్య, గన్యాకుల స్వామి, యాదగిరి, విజయ్, మల్లికార్జున్, కదిరిపాటి నరసింహ, పుటపాక మధు, చంద్రశేఖర్, డప్పు కళాకారుల సంఘం అధ్యక్షుడు పరశురాముడు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తుల కోసం కాదు మా పోరాటం ఆరడుగుల జాగా కోసం "

● దెబ్బడగూడ స్మశాయవాటిక కోరకు నిరాహార దీక్ష



**కందుకూర్,జులై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండలం దెబ్బడగూడ గ్రామంలో ఆస్తులు అడగడం లేదు మీ యొక్క భూములు అడిగాడం లేదు మనిషి మరణిస్తే కావలిసీనదే 6 అంగులల్ల జగ వాటిక్కకోసం మా పోరాటం మాజీ సర్పంచ్ ద్యారంగుల జంగయ్య , రావిచెట్టు వెంకటయ్య, ద్యారంగుల విఠ్ఠల్, ద్యారంగుల శ్రీరాములు, ద్యారంగుల సత్యనారాయణ, ద్యారంగుల నగేష్, ద్యారంగుల జంగయ్య, మోడీ యాదయ్య, ఎండీ ఖాసీం, కాస రాజు, కాసా శేఖర్, ద్యారంగుల దర్శన్, రామవత్ జైపాల్ , పులి సత్తయ్య, ద్యారంగుల లక్ష్మయ్య , ద్యారంగుల కిష్టయ్య, మల్లేష్ , ద్యారంగుల శ్రీను , ద్యారంగుల యాదగిరి, ద్యారంగుల జంగయ్య ,రాఘవేందర్ గౌడ్, నీలం బాబు ముదిరాజ్, మల్లెపల్లి బాలరాజ్, మల్లెపల్లి సురేష్, వంక రాజేందర్, మల్లెపల్లి కృష్ణ ,ద్యారంగుల శ్రీనివాస్, వరికుప్పల జంగయ్య, రావిచెట్టు శ్రీనివాస్ రావిచెట్టు అరుణ్ ,సిద్దు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 100 శాతం ఉత్తీర్ణత సాధించిన గొల్లపల్లి గురుకుల పాఠశాలకు 5 లక్షల ప్రోత్సాహక చెక్కు

● మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ఉపాధ్యాయులకు అందజేత




**జగిత్యాల, జూలై 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** జగిత్యాల జిల్లా మగ్గిడి గ్రామంలోని గొల్లపల్లి గురుకుల పాఠశాల 2024 -25 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ మరియు పదవ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు అందుకుంది. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ పాఠశాల, నిబద్ధత, గుణాత్మక బోధన, అంతులేని కృషి ద్వారా ఈ ఫలితాలను సాధించింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ?5 లక్షల ప్రోత్సాహక చెక్కును ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులకు అందజేశారు. విద్యార్థుల ప్రతిభను అభినందించిన మంత్రి, "ఇలాంటి ఫలితాలు సాధించడం పాఠశాల స్థాయిని, ఉపాధ్యాయుల నిబద్ధతను ప్రతిబింబిస్తాయి. విద్యార్థులు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలి" అని ఆకాంక్షించారు.

## ధర్మపురిలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ స్థల అభివృద్ధి

● -ప్రహరీ పనులకు శ్రీకారం
● పవిత్రతకు పునాది వేసిన మంత్రి లక్ష్మణ్ కుమార్



**ధర్మపురి, జూలై 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని బ్రాహ్మణ సంఘం వద్ద గల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ స్థలంలో ప్రహరీ ఫినిషింగ్ పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మండల నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత నెలల్లో ఆలయ అర్చకులు, అధికారుల సూచనల మేరకు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని శ్రీ సచ్చిదానంద స్వామి స్థలంలో ఘనంగా నిర్వహించామని గుర్తుచేశారు. కళ్యాణం జరిగిన స్థలాన్ని పవిత్రంగా ఉంచేందుకు, కల్యాణ మండపం, ఫెన్సింగ్, అన్నదాన సత్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సచ్చిదానంద స్వామి వేరే స్థలాన్ని స్వీకరించి అభివృద్ధికి సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు, అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో యం.ఆర్.పి.ఎస్. 31వ ఆవిర్భావ దినోత్సవం

● కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మేయర్ సునీల్ రావు



**కరీంనగర్, జూలై 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ జిల్లా యం.ఆర్.పి.ఎస్. అధ్యక్షుడు అనిల్ ఆధ్వర్యంలో 31వ ఆవిర్భావ దినోత్సవ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ నాయకుడు, మాజీ మేయర్ సునీల్ రావు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో మాజీ కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్, ఇతర యం.ఆర్.పి.ఎస్. నాయకులు పాల్గొన్నారు. సంఘం సేవా యాత్రకు మద్దతుగా, ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాలని నేతలు ఆకాంక్షించారు.

# శాయంపేటలో మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

-సామాజిక న్యాయానికి ప్రాణంగా నిలిచిన నేత
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**శాయంపేట, జూలై 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హనుమకొండ జిల్లా శాయంపేట కేంద్రంలో సోమవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మందకృష్ణ మాదిగ సామాజిక న్యాయ ఉద్యమానికి ప్రాణంగా నిలిచారు. దళిత, బహుజన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది. ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఎందరికో ఆదర్శంగా మారింది" అని పేర్కొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే ఆత్మతో ప్రతి సామాజిక వర్గానికి న్యాయం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తుందని తెలిపారు. ప్రాంత అభివృద్ధిపై ఎప్పుడూ చర్చించే వ్యక్తి మందకృష్ణ మాదిగ అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. అట్టడుగు స్థాయి నుంచి జాతి గర్వించే స్థాయికి ఎదిగిన నాయకుడు ఆయన అని ప్రశంసించారు. ఈ వేడుకల్లో డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్ మోహన్ రావు, డివిజన్ అధ్యక్షులు సురేందర్, కనుకుంట్ల కృష్ణ, మామిండ్ల సురేష్, యాదగిరి, పిండి రమేష్, వేల్పుల మల్లయ్య, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎలిగేడు మండలంలో వన మహోత్సవం

●మొక్కలు నాటిన ఎమ్మెల్యే విజయరమణ రావు
● సహకార సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం



**ఎలిగేడు, జూలై 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండల కేంద్రంలో సోమవారం అంతర్జాతీయ సహకార సంవత్సరం - 2025 సందర్భంగా వన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు జిల్లా స్థాయి అధికారులు, స్థానిక నాయకులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పచ్చదనం పెంపు ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. సహకార సంఘాల ద్వారా గ్రామీణ అభివృద్ధికి మరింత బలపడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార సంఘం అధికారులు, పాక్స్ అధికారులు, వ్యవసాయ సహకార సంఘం చైర్మన్, డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌లో మంత్రుల కబడ్డీ సందడి





●క్రీడా అభివృద్ధికి హామీ
● యువతలో ఉత్సాహం నింపిన మంత్రులు



**హుస్నాబాద్, జూలై 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మినీ స్టేడియంలో సోమవారం క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. కబడ్డీ కోర్టులో స్వయంగా కబడ్డీ ఆడి, యువ క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు. సాట్ చైర్మన్ శివసేన రెడ్డి, ఎండీ సోనీ బాల దేవి కూడా మంత్రులతో కలిసి క్రీడల్లో పాల్గొన్నారు. వన మహోత్సవం సందర్భంగా మినీ స్టేడియం గ్రౌండ్‌లో మొక్కలు నాటిన మంత్రులు, జిల్లా కలెక్టర్ హైమవతి, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు. హుస్నాబాద్ ప్రాంతానికి స్విమ్మింగ్ పూల్, ఫుట్‌బాల్ గ్రౌండ్, ఓపెన్ జిమ్, క్రికెట్ గ్రౌండ్ వంటి మౌలిక వసతులు మంజూరు చేస్తామని మంత్రులు హామీ ఇచ్చారు. హుస్నాబాద్ క్రీడా రంగంలో ముందుండాలని, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ పాలసీ ద్వారా యువతను ప్రోత్సహించాలని మంత్రులు ఆకాంక్షించారు. జాతీయ స్థాయిలో హుస్నాబాద్ కబడ్డీ క్రీడాకారులు రాణిస్తున్నారని, ప్రతి గ్రామంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

# గుండ్లపల్లి -పొత్తూరు డబుల్ రోడ్డు పనులకు మళ్లీ మోక్షం

●పెండింగ్ బిల్లుల చెల్లింపునకు డిప్యూటీ సీఎం భట్టి హామీ
● ఎమ్మెల్యే కవ్వంపల్లికి ఆదేశాలు



**హైదరాబాద్, జూలై 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం గుండ్లపల్లి నుంచి పొత్తూరు మార్గంలో రూ.71 కోట్లతో చేపట్టిన డబుల్ రోడ్డు నిర్మాణ పనులు బిల్లుల మంజూరు ఆలస్యం కారణంగా అర్థాంతరంగా నిలిచిపోయాయి. ఈ విషయాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ నేతృత్వంలో గన్నేరువరం మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం హైదరాబాద్ సచివాలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి పెండింగ్ బిల్లుల చెల్లింపునకు హామీ ఇచ్చారు. సంబంధిత శాఖ అధికారులతో చర్చించి సత్వర చర్యలు తీసుకుంటానని, పనులు వేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యేకు ఆదేశించారు. ప్రతిపక్షాల అనవసర ఆందోళనలతో ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరిస్తుందని భట్టి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాంట్రాక్టర్ కమాలొద్దీన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, అలువాల కోటి, చిట్కూరి అనంతరెడ్డి, జువ్వాడి మన్మోహన్ రావు, చింతల శ్రీధర్ రెడ్డి, బొడ్డు సునిల్, సంగు వేణు, బద్దం సంపత్ రెడ్డి, దుండు మల్లేశం, చింతలపల్లి నర్సింహారెడ్డి, బూర వెంకటేశ్, మాతంగి అనిల్, వరుకోలు వెంకట్, డాక్టర్ నర్సయ్య, తిరుపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ముంబై దాడుల్లో నా పాత్ర ఉంది

● నేరం అంగీకరించిన ముంబై ఉగ్రదాడి నిందితుడు రాణా



**న్యూఢిల్లీ. జూలై 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ముంబై 26/11 పేలుళ్ల కేసులో ప్రధాన నిందితుడు తహవ్వుర్ హుస్సేన్ రాణా అరెస్టైన విషయం తెలిసిందే. ప్రస్తుతం అతను ఎన్ఐఏ కస్టడీలో ఉన్నారు. ఈ సందర్భంగా తహవ్వుర్‌ను ఎన్ఐఏ అధికారులు విచారిస్తున్నారు. విచారణ సందర్భంగా అతడు ముంబై ఉగ్రదాడి వెనుక తన పాత్రను అంగీకరించినట్లు తెలిసింది. ఈ మేరకు సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా ఇండియా టుడే నివేదించింది.ఢిల్లీలోని తీహార్ జైలు లో ఎన్ఐఏ కస్టడీలో ఉన్న తహవ్వుర్ విచారణలో.. తాను పాకిస్థాన్ సైన్యానికి నమ్మకమైన ఏజెంట్‌ను అని చెప్పినట్లు సదరు నివేదిక వెల్లడించింది. అంతేకాదు తాను, తన స్నేహితుడైన డేవిడ్ హెడ్లీకి పాక్‌కు చెందిన లష్కరే తోయిబాతో సంబంధాలు ఉన్నట్లు కూడా అంగీకరించినట్లు సదరు వర్గాలు తెలిపాయి. ఈ ఉగ్ర సంస్థ ప్రధానంగా గూఢచారి నెట్‌వర్క్‌గా పనిచేస్తుందని కూడా రాణా ఎన్ఐఏకి చెప్పినట్లు సమాచారం. ముంబై పేలుళ్ల కేసులో రాణా ప్రధాన నిందితుడు. అతడు పాకిస్థాన్ సంతతికి చెందిన కెనడా పౌరుడు. ముంబై ఉగ్రదాడి కుట్రదారు డేవిడ్ కోల్‌మాన్ హెడ్లీతో తహవూర్ రాణాకు సన్నిహిత సంబంధాలున్నాయి. ఇద్దరూ కలిసి ఉగ్రదాడికి ప్రణాళిక రచించారు. దాడి అనంతరం అమెరికాకు పారిపోయాడు. 2009లో రాణాను అక్కడి అధికారులు అరెస్ట్ చేశారు. అప్పటి నుంచి అమెరికాలోని జైలులో శిక్ష అనుభవిస్తున్న రాణాను అగ్రరాజ్యం ఇటీవలే భారత్‌కు అప్పగించింది. ప్రస్తుతం అతడు ఎన్ఐఏ కస్టడీ లో ఉన్నారు. కాగా భారత్‌లో అక్రమంగా చొరబడిన 10 ఉగ్రవాదులు 2008 నవంబర్ 26న తమ నరమేధం మొదలుపెట్టారు. రెండు లగ్జరీ హెూటళ్లు, రైల్వేస్టేషన్, జెవిస్ సెంటర్ ఇలా నాలుగు వేర్వేరు ప్రాంతాల్లో ఏకంగా 60 గంటలపాటు సాగిన నరమేథంలో 166 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో పలువురు భద్రతాసిబ్బంది కూడా ఉన్నారు. భద్రతా బలగాల దాడిలో 9 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. మరో ఉగ్రవాది కసబ్‌ను ప్రాణాలతో పట్టుకున్నారు. ఆ తర్వాత అతడికి ఉరిశిక్ష విధించారు.